GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 95 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 10-12-2024 | పేజీలు : 3



## తెలంగాణ తల్లిని కించపరిస్తే నేరమే

**టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :**

తెలంగాణ తల్లిని కించపరిస్తే నేరమే అవుతుంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవల ప్రతీక అని తెలంగాణ తల్లి చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గానీ, వేరే విధంగా చూపించడం గానీ నిషేధింస్తున్నట్లు ఆ జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసింది.తెలంగాణ తల్లి చిత్ర రూపురేఖలను బహిరంగ, ఇతర ప్రదేశాలలో గాని ఆన్ లైన్ లో గాని, సామాజిక మాధ్యమాలలో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరిచడం నేరంగా పరిగణించబడుతుందని జీవోలో పేర్కొంది.


# చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు


- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఘనంగా విజయోత్సవాలు
- తెలంగాణ తల్లి విగ్రహాన్నిఆవిష్కరణ

**టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. సీఎంతో పాటు మంత్రులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 20 అడుగుల తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. గుండుపూసలు, హారం, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారు.

ఆకుపచ్చ చీర, మెడలో హారం, కాళ్లకు మెట్టెలు, చేతిలో మొక్కజొన్న, వరి కంకులు ఉన్నాయి. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ఫోటో తరహాలోనే ఈ విగ్రహం ఉంది. ఐదున్నర కోట్ల రూపాయలతో తెలంగాణ తల్లి విగ్రహం, పరిసరాల్లో ఫౌంటెయిన్, పచ్చిక బయళ్లను రూపొందించారు. ఈ విగ్రహం ఎత్తు 17 అడుగులు, దానితో పాటు 3 అడుగుల కిందిగద్దెను కూడా ఏర్పాటు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపకల్పనలో రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే పలు జాగ్రత్తలు తీసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ గంగాధర్ ఈ విగ్రహానికి రూపకల్పన చేశారు, కాగా ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం కాంస్య విగ్రహాన్ని తయారు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజు అని అన్నారు. సోనియా జన్మదినం రోజే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు.డిసెంబర్ 9 తెలంగాణ ప్రజలకు ఇష్టమైన రోజని, కృష్ణా, గోదావరి నదులు హైదరాబాద్‌లో ప్రవహించినట్లు ఉందన్నారు. ఈరోజు తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం మన అదృష్టమని, తెలంగాణ వారికి ఎన్నో అవమానాలు ఎదురయ్యాయని అన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందన్నారు. గతంలో ఒక పార్టీ కేవలం తమ కుటుంబం కోసమే ఆలోచించిందని, మా పార్టీ మాత్రం ప్రజల కోసం ఆలోచిస్తుందన్నారు.





### అప్పులకుప్పగా మార్చింది: భట్టి

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పదేళ్లలో బీఆర్ఎస్ అప్పులకుప్పగా మార్చిందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చేందుకు అంతా కలిసి పోరాడామని, కాంగ్రెస్ వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు ఎంతగానో స్వేచ్ఛ లభించిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించామని, అలాగే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు రూ.64 వేలకోట్ల వడ్డీ చెల్లించామని, ఇకపై ప్రతిఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు భట్టి తెలిపారు. ఇప్పటివరకు ఎవరూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టలేదని, తొలిసారి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.

## ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



**టీ మీడియా, డిసెంబర్ 9,ఢిల్లీ:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన గవర్నర్‌గా రెవెన్యూ శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం ముగియడంతో తదుపరి గవర్నర్‌ను కేంద్రం నియమించింది. 2018లో ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన శక్తికాంత దాస్.. పదవీ కాలం 2021లోనే ముగియగా కేంద్రం మరో మూడేళ్లు పొడిగించింది. ఈ గడువు కూడా డిసెంబర్ 10తో ముగియనుండడంతో కొత్త గవర్నర్‌ను నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. మల్హోత్రా ఆర్‌బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11 నుంచి మూడేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవీలో కొనసాగుతారు.

## ట్రాక్టర్ పై అసెంబ్లీకి ఎమ్మెల్యే



**టీ మీడియా, డిసెంబర్ 9, ఆదిలాబాద్ :**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తరహాలోనే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని దగా చేస్తోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభాపక్ష ఉప నేత పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుండి ప్రారంభం

కాగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లి సమావేశాలకు ట్రాక్టర్ పై వెళ్లి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మరో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, రామారావ్ పటేల్ తో కలసి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ పాయల్ అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలోనూ రైతులకు అన్యాయం జరుగుతోందని, రైతాంగ సమస్యలపై ప్రధాన చర్చ జరగాలనే ఉద్దేశ్యంతో ట్రాక్టర్ ద్వారా అసెంబ్లీకి వచ్చినట్లు తెలిపారు. 2 లక్షల పంట రుణాలు మాఫీ కాకున్నా వంద శాతం పూర్తయినట్లు ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతుకు బ్యాంకులో ఎంత అప్పు ఉన్నా.. మీరు ఇస్తామన్న 2 లక్షలను మాఫీ చేయడంలో తిరకాసెందుకని ప్రశ్నించారు. మరోవైపు ఎకరానికి 15 వేల రైతుభరోసా ఇస్తామని దగా చేశారని, ఖరీఫ్ సాయాన్ని అటకెక్కించారని, యాసంగి పూర్తవుతున్న ఇప్పటివరకు రైతుభరోసా ఇవ్వడం లేదన్నారు. ఫసల్ భీమను అమలు చేసి, రైతుల పక్షాన ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించి ఏడాదవుతున్నా అమలు చేయలేదన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు బెదిరింపు కాల్స్



**టీ మీడియా, డిసెంబర్ 9,అమరావతి :**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్ రావడం సంచలనంగా మారింది. ఆయనను చంపేస్తామని హెచ్చరిస్తూ ఓ ఆగంతకుడి ఫోన్ కాల్స్ వచ్చింది.అలాగే పవన్ ను ఉద్దేశించి అభ్యంతకర భాషతో హెచ్చరిస్తూ మెసేజులు పంపాడు ఆగంతకుడు.ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు సిబ్బంది. ఇక బెదిరింపు కాల్స్ పై పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు డిప్యూటీ సీఎం పేషీ అధికారులు.అయితే డిప్యూటీ సీఎం పేషీకి వచ్చిన బెదిరింపు కాల్స్ పై డీజీపీకి ఫోన్ చేసి ఆరా తీశారు హోంమంత్రి అనిత.ఇదే నంబర్ నుంచి రెండు రోజుల క్రితం హోంమంత్రికి కూడా ఈ కరమైన కాల్ వచ్చింది. ఇక ఇప్పుడు పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్ రావడంతో నంబర్ చెక్ చేసారు హోంమంత్రి. ఇక ఇద్దరు ఏపీ మంత్రులకు బెదిరింపు కాల్స్‌తో ఆగంతకుడి కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు ఏపీ పోలీసులు.

## సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

### ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరహరి,

**టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో కోఠిలోని ఉస్మానియా వైద్య కళాశాల ప్రాంగణంలోని పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు . ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు హాజ రయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నర హరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్లు, కోశాధికారి డాక్టర్ రవూప్లు మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యులు ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారా నికై వైద్యుల సంఘం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. రూరల్ మెడికల్ కాలేజీ ల్లో పని చేస్తున్న వైద్యులకు ప్రభుత్వం అలవెన్స్ ఇవ్వాలని కోరారు. అన్ని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్తు సెకండరీ హెల్త్ సర్వీసెస్ డైరెక్టరేట్ గా మార్చడంతో పాటు ఈఎస్ఐ డైరెక్టర్గా వైద్యుడిని నియమించాలని, ఈఎస్ఐ వైద్యులకు ప్రత్యేక అలవెన్సులు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డిఎంఈలలో పదోన్నతులతో కూడిన పోస్టుల క్యాడర్ స్ట్రెంత్ను క్రియేట్ చేసి, సివిల్ సర్జన్ పదోన్నతులు పూర్తి చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని వైద్యుల సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని అడ్మినిస్ట్రేటివ్ పోస్టుల నియామకాలు చేపట్టాలని త్వరలో హెల్త్ సెక్రటరీని కలువనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు సిద్దిపేట రమేష్, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ అజ్మీరా రంగా, డాక్టర్ ద్వియాల్, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ మురళీధర్ రావు, కవి రమేష్, రాజశేఖర్, రవీందర్, డాక్టర్ వినోద్ లతో టు వివిధ జిల్లాలు, యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు



## బీజేపీరాజ్యసభ అభ్యర్థులను ప్రకటన

### ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్య



**టీ మీడియా, డిసెంబర్ 9, ఢిల్లీ :**

మూడు రాజ్యసభ స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఏపీ నుంచి ఆర్.కృష్ణయ్య, హరియానా నుంచి రేఖా శర్మ, ఒడిశా నుంచి సుజీత్ కుమార్ పేర్లను ఖరారు చేసింది. బీసీ ఉద్యమ నేత కృష్ణయ్య ఇటీవల వైసీపీకి, రాజ్యసభ స్థానానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బీజేపీ ఆయనకు మరోసారి అవకాశం కల్పించింది. ఇక రాజ్యసభ ఉపఎన్నికల నామినేషన్‌కు తుదిగడువు రేపటితో ముగియనుంది. కూటమి తరపున రేపు ముగ్గురు నేతల నామినేషన్ వేయనున్నారు. అందులో బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్య నామినేషన్ దాఖలు చేస్తారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి విజయవాడ బయల్దేరారు ఆర్.కృష్ణయ్య. ఉదయం 11 గంటలకు ఆర్ కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు నామినేషన్ వేయనున్నారు. అటు కూటమి తరపున మూడో అభ్యర్థి విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. సానా సతీష్‌తో పాటు పలువురి పేర్లు పరిశీలినలో ఉన్నట్టు తెలుస్తోంది. సానా సతీష్ విషయంలో కూటమి పార్టీల ఏకాభిప్రాయ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అలాగే హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబును ఆశావహులు కలుస్తుండటం గమనార్హం.

## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం..



**టీ మీడియా, డిసెంబర్ 9,ఢిల్లీ:**

దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రాజౌరీ గార్డెన్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న జంగిల్ జంబూర్ రెస్టారెంట్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీంతో.. భారీగా మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి బయటకు పరుగులు తీశారు. మరి కొంత మంది రెస్టారెంట్ పై అంతస్థుకు ఎక్కారు. కాగా.. ఈ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే 10 అగ్నిమాపక వాహనాలు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే మంటలను అదుపులోకి తీసుకోచ్చారు. 60 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసి తర్వాత.. భవనంలో పొగలు భారీగా కమ్ముకున్నాయి. దీంతో.. పక్కనే ఉన్న దుకాణాదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. మంటల కారణంగా సమీపంలోని దుకాణాలు కూడా దెబ్బతిన్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఉన్నాయి. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా..? అగ్నిప్రమాదానికి గల కారణాలు గురించి ఇంకా తెలియరాలేదు.



## నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ పోరాటం: భట్టి

**టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్:** పోరాట స్ఫూర్తి తెలంగాణ తల్లి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని అన్నారు. సెక్రటేరియట్ లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తాము మార్చలేదని చెప్పారు. చాలా రాజకీయ పార్టీలు అనేక రూపాలతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించాయన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు అధికారికంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ప్రతిష్ట ఉత్సవాలను నిర్వహిస్తామని చెప్పారు. డిసెంబర్ 9కి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు భట్టి విక్రమార్క. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందన్నారు రేవంత్. మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే.. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ప్రజలను బంధీ చేసి పాలన చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకునే స్వేచ్ఛ వచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో భావ స్వేచ్ఛ కనిపిస్తోందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించారమన్నారు. రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ.. 50 వేలకు పైగా ఉద్యోగాలిచ్చాం. మహిళలకు లక్ష కోట్లరుణాలివ్వబోతున్నామని తెలిపారు భట్టి విక్రమార్క.



# ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం..

**టీ మీడియా, డిసెంబర్ 9,ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రాజౌరీ గార్డెన్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న జంగిల్ జంబూరీ రెస్టారెంట్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీంతో.. భారీగా మంటలు చెలరేగడంతో అక్కడ ఉన్న ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి బయటకు పరుగులు తీశారు. మరి కొంత మంది రెస్టారెంట్ పై అంతస్తుకు ఎక్కారు. కాగా.. ఈ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే 10 అగ్నిమాపక వాహనాలు ఘటనాస్థలికి చేరుకుని వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. 60 మంది అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసిన తర్వాత.. భవనంలో పొగలు భారీగా కమ్ముకున్నాయి. దీంతో.. పక్కనే ఉన్న దుకాణదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల కారణంగా సమీపంలోని దుకాణాలు కూడా దెబ్బతిన్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో ఉన్నాయి. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా..? అగ్నిప్రమాదానికి గల కారణాలు గురించి ఇంకా తెలియరాలేదు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది.సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , మైనార్టీ నాయకులు ఎండి రహీం , మున్సిపల్ కౌన్సిలర్స్ పాల్గొన్నారు.వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా వారి చిత్రపటం ముందు భారీ కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికి ఒకరు కేకుని తినిపించుకుంటూ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఆరు శతాబ్దాల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి నేటి తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కారణమైన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, నక్క రాములు, జయసుధ, మధు గౌడ్ , సుమిత్ర యాదగిరి, విభూతి నారాయణ , సత్యమ్మ శరవంద, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ , నందిమల్ల భువనేశ్వరి, శ్యామ్, జంపన్న , వినోద్ గౌడ్, పాషా నాయక్, పార్లమెంట్ మైనార్టీ ఇన్చార్జ్ ఎండి రహీం, ఎస్ ఎల్ ఎన్ రమేష్ మాజీ కౌన్సిలర్ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వల్ల నాయక్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, ఉద్యమకారుడు డాక్టర్ లతీఫ్, ఎస్.కె ఆరిఫ్ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, చుక్క రాజు, రంజిత్ కుమార్ ,ఆర్ పి రవి సాగర్, బాలరాజ్ గౌడ్, శేఖర్ రెడ్డి సోమ్ నాథ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# హద్దులు ఏర్పాటు చేయాలి

- ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్

**టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణం అప్పాయిపల్లి గ్రామ శివారులో ఉన్న సర్వే నెం: 143 భూమిలో గత 16 సం,, రాల క్రితం నిరుపేదలకు వచ్చిన పట్టా సర్టిఫికెట్లకు హద్దులు ఏర్పాటు చేయుట కొరకు చర్యలు తీసుకోగలరని కోరుతూ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిటి శ్యామ్. వనపర్తి జిల్లా కేంద్రంలో గల అప్పాయిపల్లి గ్రామ శివారు నందు సర్వేనెంబర్ 143 భూమిలో గత 16 సంవత్సరాల క్రితం మండల రెవెన్యూ కార్యాలయం ద్వారా నిరుపేద కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్లు జారీ చేయబడినవి.అయితే ఈ స్థలానికి ఇప్పటి వరకు సరియైన హద్దులు ఏర్పాటు చేయడం లేదు. ఈ కారణంగా లబ్ధిదారులు పొందిన స్థలాన్ని గుర్తించడంలో వాడకంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సర్వే నెంబర్ 143 లోని స్థలాన్ని గుర్తించి పట్టా సర్టిఫికెట్ల ప్రకారం లబ్ధిదారులకు హద్దులు చేయించడం. లబ్ధి దారులకు వారికి చెందిన స్థలంపై పూర్తి హక్కులు అంద జేయడంలో అవసరమైన చర్యలు తీసుకోవడం. ఇది మీ నియోజకవర్గంలో నిరుపేదల హక్కులను రక్షించడంలో ముఖ్యమైన ముందడుగు అవుతుంది. మీరు ఈ అభ్యర్థనను పరిశీలించి తగిన చర్యలు తీసుకోగలరాని కోరారు.



## పట్టా సర్టిఫికేట్ కలిగిన వారి పేర్లు

గంధం మన్నెమ్మ భర్త వెంకటయ్య, ఎస్. చంద్రకళ భర్త వెంకటయ్య,సుజాత భర్త కోమలేష్, ఫాతిమా భర్త నిరంజన్,గిన్నెల భర్త నీలయ్య,చిట్టెమ్మ భర్త నీలయ్య,డి. భాగ్యమ్మ భర్త కిష్టయ్య,ఎండి. దౌల్ తాబి భర్త మైనుద్దీన్,చంద్రకళ భర్త భువనసాగర్.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య

**టీ మీడియా, డిసెంబర్ 9, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా చిట్యాల బీసీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్నా బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాన్నివ్వకుండా నాణ్యమైన భోజనం అందించాలని మెనూ ప్రకారం పెట్టాలని ప్రిన్సిపాల్ కు తెలియ జేశారు. అదేవిధంగా విద్యార్థులకు సరిపడా బాత్రూమ్ లు లేక పోవడం , హాస్టల్ వెనక్కి భాగంలో చాలా పెద్ద గ్రౌండ్ ఉన్న పిచ్చి మొక్కలతో నిండి పోయింది. కనుక వెంటనే అధికారుల దృష్టికి తీసుకుపోయి వెనక్కి భాగంలో ఉన్న గ్రౌండ్ ని నీటిగా చేపిస్తామని అలాగే బాత్రూమ్ సమస్యను కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని విద్యార్థులకు చెప్పిన బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, గిరిజన యువ నాయకులు అరవింద్ నాయక్, అరుణ్ నాయక్ , శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

**టీ మీడియా, డిసెంబర్ 9, ఆత్మకూరు :** ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకను ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో కేక్‌ను జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను తెలుసుకున్న సోనియా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో కృషి చేశారన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, దీనికి ఏడాది పాలన నిదర్శనమన్నారు. 10 ఏండ్లుగా బీఆర్ఎస్ నియంతృత్వ పోకడలతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని దానికి అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన అందిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ లక్ష్మారెడ్డి, షబ్బీర్, పుల్లరి గణేష్, గాలి పంపు శీను, తులసిరాజ్, రహమత్, చికెన్ వెంకటన్న, పండ్ల బుచ్చన్న, సాయి, దామోదర్, మహేష్, రఫీ, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నోటీసు

**టీ మీడియా, డిసెంబర్ 9,అచ్చంపేట:** సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్కు సమ్మె నోటీస్ అందజేశారు. సందర్భంగా సిఆర్పి పద్మ మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత సంవత్సరం సమ్మె చేసిన సమయంలో పీసీసీ అధ్యక్షుని హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మీ యొక్క సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సమస్యలను పరిష్కారం చేసి ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ జేఏసీ పిలుపుమేరకు రేపటి నుంచి రాష్ట్ర స్థాయిలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు తిరుపతయ్య, స్వాతి, డేటా ఎంట్రీ ఆపరేటర్ పూజిత, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



## చేసిన పనులకు డబ్బులు అడిగితే అరెస్టు చేయడం హేమమైన చర్య..

- సర్పంచుల అరెస్టు

**టీ మీడియా, డిసెంబర్ 9, జన్నారం:** ఐదు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలను అద్దంలా తీర్చిదిద్ది, ఎన్నో వ్యయ ప్రయాసల ఓర్చుకొని ఓర్చుకొని అప్పులు తెచ్చి అభివృద్ధి చేస్తే సర్పంచుల డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కబెడుతుందని జన్నారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జాడి గంగాధర్ అన్నారు. సర్పంచుల రావలసిన పెండింగ్ బిల్లులు కోసం చలో హైదరాబాద్కు తరలి వెళ్తున్న సర్పంచ్లను జన్నారం ఎస్సై రాజ వర్ధన్ సోమవారం తెల్లవారుజామునే అరెస్టు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. సందర్భంగా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ మండలంలోని 29 గ్రామపంచాయతీలో దాదాపు కోటి ఎన్భై లక్షల, 40,వేలు వచ్చేది ఉందన్నారు. బిల్లులు రాక చాలామంది సర్పంచులు అప్పులు తెచ్చి మిథీలు కట్టలేని పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సర్పంచుల పెండింగ్ బిల్లులో వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని కోరుతున్నాం అన్నారు.



## పాఠశాలలో బోర్ వేయించిన మార్కెట్ చైర్మన్

**టీ మీడియా, డిసెంబర్ 9, సారంగాపూర్:** మండలంలోని స్వర్ణ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సోమవారం సోనియా గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది స్వంత ఖర్చుతో బోర్ వెల్ వేయించి విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు చైర్మన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కిషన్ సెల్ వర్కింగ్ ప్రసిడెంట్ పోతారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొత్తకాపు పోత రెడ్డి, నాయకులు సాక్ పెల్లి సురేందర్, బట్టు భోజన్న, రాజ్ కుమార్, మోబిన్,పర్వాన్న,ఆశ్రమపాఠశాల ఉపాధ్యాలు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## పంచాయితీ కార్యదర్శిల సమస్యలను పరిష్కరించాలని వినతి

**టీ మీడియా, డిసెంబర్ 9, కుభీర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో ఉన్న పంచాయితీ కార్యదర్శిలకు అధిక పని భారంతో ఎన్నో ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుందని, పని భారం తగ్గించేలా చూడలని మండల అధికారి ఎంపీడీఓ నవనీత్ కుమార్ కు మండల పంచాయితీ కార్యదర్శి సంఘం అధ్యక్షులు పవర్ విజయ్ కుమార్ ఆధ్వర్యములో సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శిలతో కలసి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ వినతిపత్రంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి కావడం జరిగింది కానీ పంచాయతి కార్యదర్శిల సమస్యలను మాత్రం ఇప్పటి వరకు పరిష్కరించకపోవడం చాలా బాధాకర విషయం. దింతో సమాచార సేకరణలో భాగంగా ప్రజా పాలనా దర్కస్తుల స్వకారణ ఆన్లైన్ సర్వేలు, డిజిటల్ కార్డులు, కులగనన, ఆర్థిక సర్వే,అదే విదంగా ఇందిరమ్మ గృహ నిర్మాణా లబ్దిదరుల ఎంపిక మొదలైన పనులను పంచాయితీ కార్యదర్శిల చేపట్టటం, ఇట్టి సర్వేలను క్షేత్ర స్థాయిలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ విజయవంతంగా చేపట్టడం జరుగుతుంది. కానీ పంచాయితీ కార్యదర్శిలు క్షేత్ర స్థాయి విధి నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదురుకొంటున్న కార్యదర్శిలు ప్రత్యేక అధికారుల పాలనలో నిధుల సమస్యతో పాటు అధిక పనిభారంతో ఆర్థికంగా మానసికంగా కృంగిపోతున్నారు. దింతో ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ప్రకటన విడుదల చేసి దీర్ఘాలికంగా ఉన్న సమస్యలను పరిషకృంచాలి కోరారు. పలు డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ కార్యదర్శి లు పవర్ విజయ్ కుమార్ తోట సంజు కామల్ సింగ్ వినోద్ కుమార్ కిరణ్ కుమార్ కూనల్ ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శి లు తదితరులు ఉన్నారు.



## రిమ్స్‌లో డెయిరీ పార్లర్ ప్రారంభించిన కలెక్టర్

**టీ మీడియా, డిసెంబర్ 9, ఆదిలాబాద్ :** రిమ్స్ కు వచ్చే రోగులు, వారి సహాయకులకు నాణ్యమైన విజయ డెయిరీ పాలు, పాల ఉత్పత్తులను అందించేలా రిమ్స్ ఆవరణలో పార్లర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఆద్వర్యంలో రిమ్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, పర్యేవేక్షకుడు డా.అశోక్ లు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తొలుత ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పాల ఉత్పత్తుల విక్రయాలను ప్రారంభించారు. జిల్లాలోని దూర ప్రాంతాల నుంచి రిమ్స్ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకుల విజయ డెయిరీ ఆధ్వర్యంలో నాణ్యమైన పాలను అందించే ఉద్దేశ్యంతో పార్లర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. త్వరలో ఆర్టీసీ డిపోలోనే పార్లర్ ఏర్పాటు కానుందన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలకు విజయ డెయిరీ పాలను అందించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దూర ప్రాంతాల్లో ఉండే ఆశ్రమ పాఠశాలలకు సైతం విజయ డెయిరీ నుంచి పాలను సరఫరా చేసేందుకు డీడీ కృషి చేస్తున్నారన్నారు. దీనివల్ల అటు రైతులకు ఆదాయం పెంచేందుకు వీలు కలగడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన పాలు, పాల ఉత్పత్తులను అందించవచ్చున్నారు. డెయిరీ బలోపేతం కోసం ఇది దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ మేనేజర్లు తుషార్, దస్రు నాయక్, పంపిణీదారు నరేందర్, సిబ్బంది ఊశన్న, సతీష్ పాల్గొన్నారు.



## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు..

- హుస్నాబాద్‌లో 4542 దరఖాస్తులు

**టీ మీడియా, డిసెంబర్ 9, హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని హుస్నాబాద్ పురపాలక సంఘం చైర్మన్ ఆకుల రజిత అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు కావాలని ప్రజా పాలనలో 4542 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. 26 మంది సర్వేయర్స్ ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సర్వే జరిపిస్తామన్నారు. వార్డ్ ఆఫీసర్ లు సర్వేలో నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇల్లు వచ్చే విధంగా సర్వే చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత, కౌన్సిలర్స్ నళిని దేవి, బోజు రమాదేవి, స్వర్ణలత, భాగ్య రెడ్డి, లావణ్య, పద్మ, వేణు, ఎం శ్రీనివాస్, రవి, డి శ్రీనివాస్, జి రాజు, కల్పన, సరోజన, రత్న మాల,వి రాజు, రమేష్, హరీష్ , సుప్రజ కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.




## మణిపూర్ హింసపై చర్చ జరగాలి

-కాంగ్రెస్, సిపిఐ డిమాండ్

**టీ మీడియా, డిసెంబర్ 9,న్యూఢిల్లీ :** మణిపూర్ సంక్షోభంపై ప్రధాని మోడీ మౌనం వీడాలని, అక్కడి పరిస్థితులపై ఆయన దృష్టిసారించాలని డిమాండ్ చేస్తూ.. ప్రతిపక్షనేతలు పార్లమెంటు వెలుపల జంతర్‌మంతర్ వద్ద నిరసన చేశారు. పార్లమెంటులో మణిపూర్ హింసపై చర్చ జరగాలని కాంగ్రెస్, సిపిఐ డిమాండ్ చేశాయి. కాగా, ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి జైరాం రమేశ్ మీడియాతో మాట్లాడుతూ.. 'మణిపూర్‌లో హింస చెలరేగి దాదాపు 18 నెలలు అవుతోంది. యావత్ ప్రపంచాన్ని చుట్టివచ్చే మన ప్రధాని మోడీ.. ఇప్పటివరకు మన దేశంలోని మణిపూర్‌ని మాత్రం సందర్శించలేదు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ అక్కడ శాంతిని నెలకొల్పడంలో విఫలమయ్యారు. దీనికి బాధ్యత వహిస్తూ ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలి. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనం వీడాలి. మోడీ మణిపూర్‌కి వెళ్లాలి. ఈ డిమాండ్ చేస్తున్నది మేము కాదు.. ప్రజలే' అని ఆయన అన్నారు.ఇక ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో సిపిఐ నేత డి. రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీ కానీ, బిజెపి కానీ ఎప్పుడూ ముందుగా దేశం గురించే మాట్లాడతారు. అయితే దేశం గురించి మాట్లాడేవారికి సాధారణమైన ప్రశ్న. అదేమిటంటే.. మణిపూర్ దేశంలో భాగం కాదా? మణిపూర్ గురించి ప్రధాని మోడీ ఒక్కమాట కూడా మాట్లాడడం లేదు ఎందుకు? మణిపూర్ అంశంపై పార్లమెంటులో ప్రభుత్వం ఎందుకు చర్చ పెట్టనివ్వడం లేదు? ఇప్పటికీ మణిపూర్ గందరగోళంలో కొనసాగుతుంది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కానీ రాజకీయ పరిష్కారం లేదు. మణిపూర్ సిఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అని ఆయన అన్నారు.పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ఎంపీలు అదానీ వ్యవహారంపై చర్చకు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం చర్చ పెట్టనివ్వడంలేదు. దీంతో సోమవారం కూడా ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు వెలుపల ఆందోళన చేశారు.



## పోలీసులకు మంచు మనోజ్ ఫిర్యాదు

### -గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి దాడి

**టీ మీడియా, డిసెంబర్ 9, హైదరాబాద్:** ప్రముఖ నటుడు మోహన్ బాబు, ఆయన తనయుడు మంచు మనోజ్, ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారంటూ వార్తలు గుప్పుమన్నాయి. అయితే, మంచు ఫ్యామిలీ ఈ వార్తలను ఖండించింది. కాసేపటికే, మంచు మనోజ్ కాలికి గాయంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రావడంతో, గొడవ జరిగింది నిజమేనన్న వాదనలకు బలం చేకూరింది. ఈ నేపథ్యంలో, నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. మంచు మనోజ్ నేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై దాడి చేసిన వారి వివరాలను హైదరాబాద్ లోని పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో అందించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, దీనిపై పహాడీ షరీఫ్ పోలీస్ ఇన్ స్పెక్టర్ మీడియాతో మాట్లాడారు. "మంచు మనోజ్ నిన్న తన భార్యా పిల్లలతో ఇంట్లో ఉండగా, పది మంది గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి దాడి చేసే ప్రయత్నం చేశారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని తాను పట్టుకునే ప్రయత్నం చేయగా, వారు పారిపోయారని ఈ క్రమంలో తనకు దెబ్బలు తగిలాయని మంచు మనోజ్ చెబుతున్నారు. ఈ ఘటన జరిగిన తర్వాత తాను ఆసుపత్రికి వెళ్లానని, ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజి లేకుండా చేశారని మంచు మనోజ్ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు మంచు మనోజ్ మాకు ఫిర్యాదు చేశారు. దీనిపై మేము కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తాం" అని పోలీస్ ఇన్ స్పెక్టర్ వెల్లడించారు. మంచు మనోజ్ తన ఫిర్యాదులో ఎవరి పేర్లు ప్రస్తావించలేదని, 10 మంది గుర్తుతెలియని వ్యక్తులు అని మాత్రమే పేర్కొన్నారని పోలీస్ ఇన్ స్పెక్టర్ స్పష్టం చేశారు. ఆ కంప్లెయింట్ లో మోహన్ బాబు పేరు గానీ, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు గానీ లేవని తెలిపారు. ఈ దాడి ఎందుకు జరిగిందనేది తనకు తెలియదని మంచు మనోజ్ అంటున్నారని%ొ% తనకు, తన భార్యకు, పిల్లలకు ముప్పు ఉందని మాత్రం చెబుతున్నారని ఇన్ స్పెక్టర్ వివరించారు. దర్యాప్తులో ఇతర అంశాలు తెలుస్తాయని అన్నారు. డయల్ 100కి కాల్ వచ్చిన తర్వాత మంచు మనోజ్ నివాసానికి పోలీసులు వెళ్లారని, తాము వెళ్లే సరికి అక్కడ మంచు మనోజ్, ఆయన భార్యా పిల్లలు మాత్రమే ఉన్నారని వెల్లడించారు. ఈ ఘటన నిన్న ఉదయం 9 గంటలకు జరిగిందని మనోజ్ చెప్పారని ఇన్ స్పెక్టర్ పేర్కొన్నారు.



## నగల వ్యాపారి షాపు, ఇంటిపై నకిలీ ఈడీ దాడులు.

**టీ మీడియా, డిసెంబర్ 9, అహ్మదాబాద్:** నగల వ్యాపారి షాపు, ఇంటిపై నకిలీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు జరిగాయి. కొందరు మోసగాళ్లు నకిలీ ఈడీ అధికారులుగా అవతారమెత్తారు. నగల వ్యాపారి షాపు, ఇంటిపై రైడ్ చేశారు. ఆస్తులు, నగదు వివరాలు వెల్లడించాలని వ్యాపారి కుటుంబాన్ని బెదిరించారు. రూ.25 లక్షల విలువైన నగలు, నగదు అపహరించారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఆ ముఠాను అరెస్ట్ చేశారు. గుజరాత్‌లోని కచ్‌లో ఈ సంఘటన జరిగింది. డిసెంబర్ 2న గాంధీధామ్‌లోని రాధిక జ్యువెలర్స్ యాజమానికి చెందిన షాపుతోపాటు ఇంటిపై నకిలీ ఈడీ అధికారులు దాడులు చేశారు.ఈడీ అధికారిగా పేర్కొన్న ఒక వ్యక్తి ఐడీ కార్డు చూపించాడు. అకౌంట్ల వివరాలు చెప్పాలని ఆ వ్యాపారిని డిమాండ్ చేశాడు. దీని కోసం 15 నిమిషాల సమయం ఇచ్చాడు. తప్పుగా చెబితే అరెస్ట్ చేసి జైలుకు పంపుతానని బెదిరించాడు. చివరకు ఆ ముఠా సభ్యులు రూ.25 లక్షల విలువైన నగలు, నగదుతో పారిపోయారు.

కాగా, బాధిత నగల వ్యాపారి దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వారు వెంటనే స్పందించారు. పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. 12 మంది సభ్యులున్న నకిలీ ఈడీ ముఠాను అరెస్ట్ చేశారు. తాళ్లతో వారి చేతులు కట్టి వీధుల్లో ఊరేగించారు. సంఘటనా స్థలానికి తీసుకెళ్లి నేరం జరిగిన విధానాన్ని తెలుసుకున్నారు.

మరోవైపు ఈడీ అధికారిగా నటించిన శైలేంద్ర దేశాయ్ ఫేక్ రైడ్‌కు సూత్రధారి అని పోలీస్ అధికారి తెలిపారు. ఈ ముఠాకు చెందిన ఒక మహిళను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. నిందితుల నుంచి రూ.45 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ ముఠా కార్యకలాపాలు, ఇతర నేరాలపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, ఫేక్ ఈడీ రైడ్‌తోపాటు పోలీసులు నిందితులను తాళ్లతో కట్టి రోడ్డుపై నడిపించి తీసుకెళ్లిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.



## తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత

**టీ మీడియా, డిసెంబర్ 9,తెలంగాణ :** తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్త నెలకొంది. సోమవారం ఉదయం కేటీఆర్, హరీశ్ రావు సహా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసి అదానీ, రేవంత్ రెడ్డి ఫొటోతో కూడిన టీ షార్టులను ధరించడం పట్ల భద్రతా సిబ్బంది అభ్యంతరం వ్యక్తం చేస్తూ గేటు వద్దనే అడ్డుకున్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారని కేటీఆర్ వారిని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో భద్రతా సిబ్బందికి, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ ప్రజాప్రతినిధులు నినదించారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ నిరసన చేసి నినాదాలు చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినదించారు.ఈనిరసనకు ముందు గన్‌పార్క్ వద్దఅమరులకునివాళులర్పించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. ఆ తరువాత అసెంబ్లీ గేటు వద్దకు వెళ్లారు. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది.

